# దేవుని పరిశుద్ధాత్మ శక్తి ద్వారా యేసు కొరకు సాక్ష్యమిచ్చుట

## పిల్లలకు బోధించేవారు P5b చదివి అధ్యయనం చేయాలి.


**ప్రార్థన :** ప్రియమైన దేవా, తమ స్నేహితులకు మరియు బంధువులకు సాక్ష్యమిచ్చి, సువార్తనందించడానికి నీవు వారికిచ్చినశక్తిని నా సంఘంలోని విశ్వాసులు పేతురువలె మరియు ఇతర అపొస్తలులవలె ఉపయోగించుకోవడానికి సహాయం చేయండి.

**1. మీ హృదయాన్ని ప్రార్థనతోనూ మరియు దేవుని వాక్యంతోనూ సిద్ధపర్చుకోండి.**

అపొస్తలుల కార్యములు 3:1–22 చదివి, అనేకులకు రక్షణను గూర్చిన సువార్తను చెప్పి ఒప్పించడానికి పేతురు మరియు యోహానులు చేసిన పనులేమిటో తెలుసుకొండి. క్రింది ప్రశ్నలడగండి. *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

- కుంటివాడైన వ్యక్తికి బంగారం కంటే విలువైన దేనిని ఇస్తానని పేతురన్నాడు? *(6వ వచనం)*
- కుంటివాడు విశ్వసించినప్పుడు స్వస్థత పొందడంలో పనిచేసిన శక్తికి ఆధారమేమిటి? *(12–13 మరియు 16వ వచనాలు)*
- ఏ ప్రాముఖ్యమైన అంశానికి పేతురు మరియు యోహాను సాక్షులుగా ఉన్నారు? *(14–15)*
- తమ పాపాలు కడగబడాలంటే ప్రజలేం చేయాలి? *(19వ వచనం)*

**శక్తితో సాక్ష్యమివ్వడానికి 7 సహాయతలు**




1. **కళ్ళు :** మనమేం చూడాలని దేవుడు కోరుతున్నాడో యోహాను 4:35–39లో చూడండి.
2. **పెదవులు :** యేసును గూర్చి మనమేం చెప్పాలని దేవుడు కోరుతున్నాడో లూకా 24:46–48లో చూడండి,
3. **చేతులు (బైబిల్):** దేవుని వాక్యంతో మనమేం చేయాలో 2 తిమోతి 2:2లో కనుక్కోండి శిష్యులకు ఏం చేయమని మనం బోధించాలో మత్తయి 28:18–20లో చూడండి.
4. **హృదయం :** మన పనిని ప్రభావవంతంగా చేసేది ఏమిటో 1 కొరింథి 13:1–3లో చూడండి.
   దేవుడు పనిచేయాలంటే మనకేం అవసరమో హెబ్రీ 11:6లో చూడండి.
   మనమెల్లప్పుడూ ఏంచేయాలో 1 థెస్సలొనిక 5:17లో కనుక్కోండి.
   మనం ఎవరి నుండి ఎందుకు శక్తిని పొందాలో అపొస్తలుల కార్యములు 1:8లో చూడండి.
5. **అరచేయి (తాళపు చెవి):** యేసు పేతురుకు ఏం వాగ్దానం చేశాడో మత్తయి 16:13–19లో చూడండి.
   ఈ వాగ్దానాన్ని ఇంకెవరు పొందారో మత్తయి 18:18లో చూడండి.
   మనద్వారా దేవుడేం చేస్తాడో యోహాను 20:22–23లో చూడండి.
6. **పాదాలు (చెప్పులు) :** దేవుడు ఎటువంటి చెప్పులు అనుగ్రహిస్తాడో ఎఫెసి 6:15లో చూడండి.
   పాదాలు సుందరమైనవని ఎందుకు అన్నాడో యెషయా 52:7లో కనుక్కోండి.

7. **సహాయకుడు :** పేతురు కెంత మంది సహాయకులున్నారో. అ॥కా॥ 11:12లో చూడండి.
పౌలుకెంతమంది సహాయకులున్నారో అ॥కా॥ 13:2-5లో చూడండి
ఎంత మంది కలిసి ప్రయాణించారో లూకా 10:1లో చూడండి.

**జవాబులు**

1. **కళ్ళు :** కోతకు సిద్ధంగా ఉన్న పొలాలపై దృష్టినుంచాలి. అంటే పశ్చాత్తాపపడి ప్రభువునందు విశ్వాసముంచే ప్రజల మీద.
2. **పెదవులు :** యేసు యొక్క మరణం మరియు జీవదాయకమైన పునరుత్థానములను గూర్చి మరియు పాపక్షమాపణను గూర్చి పశ్చాత్తాపపడే వారందరికి ప్రకటించాలి.
3. **చేతులు (బైబిల్) :** మనం విన్న దానినంతటిని ఇతరులకు అందించాలి. యేసుకు లోబడమని విశ్వాసులకు బోధించాలి.
4. **హృదయం :** పరిశుద్ధాత్మ శక్తిద్వారా ప్రతి పనిని ప్రేమతో, విశ్వాసంతో మరియు ప్రార్థనతో చేయాలి.
5. **చేతులు (తాళం చెవులు) :** తన రాజ్యపు తాళపు చెవులను ఇస్తానని యేసు పేతురుకు వాగ్దానం చేశాడు. పాపాలను క్షమించే శక్తికి అది ప్రతీక. యేసు ఇతర శిష్యులకు కూడా ఆ వాగ్దానం ఇచ్చాడు. పరిశుద్ధాత్మతో నింపబడిన ఇతర విశ్వాసులకు కూడా యేసు పాపాలను క్షమించగల ఈ శక్తిని వాగ్దానం చేశాడు.

   యేసు స్వస్థపర్చగలుగునట్లు పక్షవాతంతో బాధపడుతున్న తమ స్నేహితున్ని ఇంటిపైకప్పు నుండి క్రిందికి దించిన వారి విశ్వాసాన్ని బట్టి ఆ వ్యక్తి యొక్క పాపాలను క్షమించడానికి యేసు స్వయంగా ఆ తాళపు చెవిని ఉపయోగించాడు. వారి విశ్వాసాన్ని బట్టి యేసు ఆ వ్యక్తి పాపాలను క్షమించాడు.

   యేసును అంగీకరించి, ఆయనిచ్చే పాపక్షమాపణను పొందగలరని మనకు ఎవరి విషయమైనా నమ్మకముంటే మనం కూడా ఆ తాళం చెవిని ఉపయోగించవచ్చు. ఎవరైనా విశ్వాసి పరిశుద్ధాత్మ శక్తితో యేసును గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు మరొక వ్యక్తి మారుమనస్సు పొందడం అనే ప్రక్రియ ప్రారంభమౌతుంది. అయితే ఆ ప్రక్రియ పూర్తి కావాలంటే ఆ వ్యక్తి తను స్వంతగా విశ్వాసముంచాల్సిందే.
6. **పాదాలు :** "సువార్తనందించడానికి సిద్ధపడిన మనస్సు అనే జోళ్ళను (చెప్పులను) మనం తొడుక్కోవాలి. అంటే మనం ప్రజలందరికి శాంతి సంతోషాలను గూర్చిన సందేశం అందించాలి.
7. **సహాయకులు**
   a. **పేతురు :** అన్యజనులకు యేసును గూర్చి చెప్పడానికి వెళ్ళినప్పుడు అతనికి ఆరుగురు సహాయకులున్నారు.
   b. **పౌలు మరియు బర్నబాలు :** యోహాను (మార్కు) సహాయంతో అంతియొకయ నుండి ఇతర దేశాలకు పంపబడ్డారు.
   c. **క్రీస్తు :** డెబ్బైమందిని జతలు జతలుగా పంపించాడు. యేసు మరియు ఆయన అపొస్తలులు సాధారణంగా చిన్న చిన్న గుంపులుగా పనిచేశారే గాని ఒంటరిగా పనిచేయలేదు.




**పరిశుద్ధాత్మతో నింపబడుట**

పరిశుద్ధాత్మతో నింపబడడం లేదా పరిశుద్ధాత్మ శక్తిని పొందడం అనే విషయం వాక్యంలో చెప్పబడిన ప్రతి చోట విశ్వాసులు దేవుని కొరకు ఏదో ఒక కార్యం చేయడానికే వారికి ఆ శక్తి అనుగ్రహించబడింది. ఉదా: సమ్సోను మీదికి

ఆత్మదిగివచ్చినప్పుడు అతడు సింహాన్ని చంపాడు. దాని పర్యవసానంగా జరిగిన మరికొన్ని సంఘటనలు ఇశ్రాయేలీయుల విమోచనకు దారి తీశాయి. ఆత్మతో నింపబడడం యొక్క ఉద్దేశ్యం విశ్వాసులకు ఒక అసాధారణమైన భావోద్వేగంతో కూడిన అనుభవం ఇవ్వడం ఎంత మాత్రం కాదు. వాక్యంలో ఒకేఒకచోట ఆరాధించే ప్రజలు ఎగురుతూ, దుముకుతూ అరుస్తూ పాల్గొన్నారు. అయితే ఏలీయా ప్రవక్త వారిని వధించేలా దేవుడు చేశాడు (1 రాజులు 18:25–40).

**2. మీ తోటిపనివారితో కలిసి వారమంతా చేయవల్సిన పనుల ప్రణాళిక తయారు చేయండి.**

- యేసు చెప్పిన విధంగా సాక్ష్యమివ్వడానికి కావల్సిన శక్తి కొరకు ప్రార్థించండి ఆ తర్వాత, ఇంకా ఆయనను ఎరుగని వారి దగ్గరికి వెళ్ళాలి.
- క్రీస్తు లేకుండా నశించిన వారి కొరకు ప్రార్థించండి.
- విశ్వాసులను దర్శించి వారి స్నేహితులు మరియు బంధువులను గూర్చి తెలుసుకొండి. వారిలో ఎవరికి యేసును గూర్చి సువార్తనందించాలను కొంటున్నారో తెలుసుకోండి. దానిలో వారికి ఏమైనా సహాయమవసరమైతే వారితోపాటు వెళ్ళండి, ఆ పని మొదలు పెట్టడానికి తోడ్పడండి.

**3. మీ తోటి పనివారితో కలిసి రాబోవు ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకోండి.**

పేతురు మరియు యోహాను ఒక వ్యక్తిని స్వస్థపర్చి అనేకులకు యేసును గూర్చి ఏ విధంగా చెప్పారో వివరించండి. పాఠం మొదటి భాగంలోని ప్రశ్నలడగండి.

శక్తితో సాక్ష్యమివ్వడానికి ఉపకరించే ఏడు సహాయకాలేమిటో వివరించండి.

ఈ శక్తినివ్వడంలోని ఉద్దేశమేమిటో వివరించండి.

పిల్లలు తాము సిద్ధపర్చిన వివిధ అంశాలను ప్రదర్శించేలా చూడండి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి యోహాను 21:9–14 చదివి ఆయనతో పాటు మరియు ఒకరితో ఒకరం సహవాసంచేస్తూ భోజనం చేయాలని యేసు ఉపదేశిస్తున్నాడని చెప్పండి.

తాము ఇటీవలి కాలంలో యేసు కొరకు శక్తితో సాక్ష్యమిచ్చిన సందర్భాలను గూర్చిన నివేదికలను విశ్వాసులు ఇవ్వాలి.

ఇద్దరు ముగ్గురు గుంపులుగా ఏర్పడి, ఒకరికొరకొకరు ప్రార్థించి, ప్రణాళిక తయారు చేసుకొని ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి.

**కంఠత వాక్యం :** అపొస్తలుల కార్యములు 4:33.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net